ENADU

28 SEP 2020

## ఆరోగ్యానికి.. సై
## కాలుష్యం.. కిల్



నిత్యం సైకిల్ తొక్కడం వల్ల ఆరోగ్యంతో పాటు వాయుకాలుష్యం తగ్గించవచ్చని చెబుతున్నారు.. కాకినాడకు చెందిన గోదావరి సైకిలింగ్‌క్లబ్ సభ్యులు. ఆదివారం కాకినాడ నుంచి సైకిళ్లపై యానాం వచ్చిన సుమారు 30 మంది సభ్యుల బృందం రాజీవ్‌బీచ్‌లో యువతను, ప్రజల్ని కలిసి సైకిలింగ్ ప్రాధాన్యాన్ని వివరించింది.

-న్యూస్‌టుడే, యానాం

## నర్సు, వార్డ్ అటెండెంట్ పోస్టులకు 11న రాతపరీక్ష

యానాం: పుదుచ్చేరిలోని ఇందిరాగాంధీ వైద్యకళాశాల, పరిశోధన సంస్థలో 50 నర్సులు, 123 వార్డ్ అటెండెంట్ పోస్టులను ఒప్పంద ప్రాతిపదికన భర్తీకి అక్టోబరు 11న రాత పరీక్ష నిర్వహించనున్నట్లు ఐజీఎంసీఆర్ఐ డైరెక్టర్ మాణిక్య దీపన్ తెలిపారు. ప్రాంతాల వారీ నిష్పత్తి మేరకు యానాం నుంచి నర్సు పోస్టుకు 46, వార్డ్ అటెండెంట్ పోస్టుకు 23 మందిని పరీక్షకు అర్హులుగా ఎంపిక చేస్తామన్నారు.

**యానాం:** యానాంలో ఆదివారం 11 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయని, మొత్తం కేసులు 1,620కి చేరగా, యాక్టివ్ కేసులు 232 ఉన్నాయని ఆరోగ్యశాఖ డైరెక్టర్ మోహన్‌కుమార్ తెలిపారు. కొత్తబస్టాండు, ద్రాక్షారామరోడ్డు ప్రాంతాల్లోని రిక్షాకార్మికులు, స్థానికులకు యానాం సీఐ గూటం శివగణేష్ కొవిడ్ జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

## అందుబాటులోకి యానాం – రామచంద్రపురం సర్వీసులు

**యానాం:** కొవిడ్-19 ఆంక్షలతో నిలిచిన యానాం - రామచంద్రపురం ఆర్టీసీ సర్వీసులు సోమవారం నుంచి పునరుద్ధరించనున్నట్లు రామచంద్రపురం డిపో మేనేజర్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు.

ANDHRA JYOTHI

28 SEP 2020

# సైక్లింగ్‌తో సంపూర్ణ ఆరోగ్యం

### గోదావరి సైక్లింగ్ బృందం పర్యటన



యానాం రాజీవ్‌గాంధీ బీచ్‌లో గోదావరి సైక్లింగ్ క్లబ్ సభ్యులు

యానాం, సెప్టెంబరు 27: కాలుష్య రహిత సమాజం, సంపూర్ణ ఆరోగ్యం కోసం యువత ప్రతీ రోజూ సైక్లింగ్ చేయాలని కాకినాడకు చెందిన గోదావరి సైక్లింగ్ క్లబ్ సభ్యులు అన్నారు. ఆదివారం ఉదయం గోదావరి సైక్లింగ్ క్లబ్ సభ్యులు కాకినాడ నుంచి యానాం వచ్చారు. ఈసందర్భంగా వారికి యానాంకు చెందిన ఫైజూ స్వాగతం పలికి సత్కరించారు. రాజీవ్‌గాంధీ బీచ్‌లో యువతకు వారు సైక్లింగ్‌పై అవగాహన కల్పించారు. కేంద్ర పట్టణాభివృద్ధి సంస్థ నగరాల్లో సైక్లింగ్ ప్రోత్సహించేందుకు చేపట్టిన కార్యక్రమంలో 107పట్టణాలు తమ ఆమోదాన్ని తెలిపాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి అమరావతి, విశాఖపట్నం, తిరుపతితో పాటు కాకినాడ ఉందన్నారు. జిల్లాలో అంతర్భాగంగా ఉన్న యానాంలో యువతను ప్రోత్సహించేందుకు 40సభ్యులు బృందం పర్యటించింది. త్వరలో యానాంలో కూడా సైక్లింగ్ క్లబ్ ఏర్పాటుచేయనున్ననేపథ్యంలో పూర్తి సహకారం అందిస్తామని వారు తెలిపారు. అనంతరం వారు యానాం పూరవీధుల్లో సైక్లింగ్‌చేస్తూ కాకినాడ చేరుకున్నారు.

28 SEP 2020 SAKSHI

## సంపూర్ణ ఆరోగ్యం సైక్లింగ్‌తోనే సాధ్యం

- గోదావరి సైక్లింగ్ సభ్యులు
- యువతీయువకులకు అవగాహన

యానాం: వాతావరణ కాలుష్యం తగ్గించేందుకు, ఈ వేగవంతమైన జీవిన విధానంలో యువత సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతిరోజూ సైక్లింగ్ చేయడం ద్వారా సాధ్యమవుతుందని కాకినాడకు చెందిన గోదావరి సైక్లింగ్ సభ్యులు తెలిపారు. ఆదివారం యానాంలో సైక్లింగ్ పై యువతీయువకుల్లో అవగాహన కల్పించేందుకు ఆవిధంగా ప్రతి రోజూ సైకిల్ తొక్కేలా ప్రోత్సహించేందుకు గోదావరి సైక్లింగ్ సభ్యులు స్థానిక రాజీవ్‌రివర్ బీచ్ వద్ద విచ్చేసి అనేక విషయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రఅర్బన్ డెవెలెప్‌మెంట్ అథారిటీ నగరాల్లో సైక్లింగ్‌ను ప్రోత్సహించేందుకు చేపట్టిన కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 107 పట్టణాలు తమ ఆమోదాన్ని తెలిపాయని అన్నారు. వాటిలో అమరావతి, విశాఖపట్టణం, తిరుపతితో పాటు కాకినాడ కూడా ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో కేంద్రపాలితప్రాంతం యానాంలో సైతం యువకులకు సైక్లింగ్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించేందుకు 40 మంది సభ్యులు గల గోదావరి సైక్లింగ్ బృందం కాకినాడలో ఉదయం 5 గంటలకు సైక్లింగ్ చేస్తూ యానాం రాజీవ్ రివర్ బీచ్‌కు చేరుకున్నారు.



యానాం రాజీవ్ రివర్ బీచ్‌కు చేరుకున్న గోదావరి సైక్లింగ్ సభ్యుల బృందం

## మరో ఎమ్మెల్యేకు కరోనా పాజిటివ్

యానాం: పుదుచ్చేరి అసెంబ్లీలో 30 మంది సభ్యులు ఉంటే ఏడుగురు కోవిడ్–19 వైరస్ బారిన పడ్డారు. ఆదివారం మరో కాంగ్రెస్ ఎమ్మెల్యే అర్యకుప్పం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న టి.జయమూర్తికి కరోనా పాజిటివ్ నిర్ధారణ అయ్యింది. ఇప్పటికే కోవిడ్ బారిన పడ్డ మంత్రులు, ఎమ్మెల్యేలు వివిధ ఆసుపత్రుల్లో చికిత్సపొంది కోలుకున్నారు.

### తగ్గుముఖం పడుతున్న పాజిటివ్ కేసులు

యానాం: యానాంలో కొన్ని నెలల నుంచి విజృంభిస్తున్న కోవిడ్–19 తగ్గుముఖం పడుతోంది. ఆదివారం కేవలం 7 పాజిటివ్ కేసులు నమోదు కావడంతో ఇప్పటివరకు మొత్తం కేసుల సంఖ్య 1616కు చేరుకున్నాయి. అయితే శనివారం సైతం కేవలం 11 కేసులు నమోదయ్యాయి. ముఖ్యంగా పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు ఎప్పటికప్పుడు రోగుల పరిస్థితి, అందిస్తున్న వైద్యం, మౌలికసదుపాయాలు తదితరమైనవాటి గురించి చర్యలు తీసుకోవడంతో పాటు, స్వచ్ఛందంగా పలువురి సహకారం, దీనికి తోడు ప్రజలు కరోనాపై పూర్తిస్థాయిలో అప్రమత్తతతో ఉంటుండటంతో ఇది సాధ్యమయ్యిందని పలువురు చెబుతున్నారు. ఇదే విధానం ఉంటే రాబోయే కొద్దిరోజుల్లో కేసులు పూర్తిగా తగ్గుతాయని వైద్యులు చెబుతున్నారు.

## 38 ఫైల్స్‌ను ఆమోదించిన ఎల్జీ బేడీ

యానాం: ప్రభుత్వం ప్రతిపాదించిన 38 ఫైల్స్‌ను ఎల్జీ కిరణ్‌బేడీ ఆదివారం ఆమోదించారు. ఈ సందర్భంగా యానాం మున్సిపాలిటీకి సంబంధించి రూ.27లక్షలు గ్రాంట్ ఇన్ ఎయిడ్(జీఐఏ) మంజూరు చేస్తూ ఫైలును ఆమోదించారు. అదేవిధంగా పుదుచ్చేరి వ్యాప్తంగా సెప్టెంబర్ నెలకు ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు రూ.123 కోట్లు మంజూరుకు, కేంద్రప్రభుత్వం పథకం ద్వారా ఎరుపురంగు రేషన్ కార్డులకు ఉచితబియ్యం, పప్పులు ఇవ్వడానికి రూ.1.32కోట్లు, రూ.34.44 లక్షలు పప్పులను కొనుగోలు చేయడానికి, 2019–20 విద్యాసంవత్సరంలోని సెంటాక్ ద్వారా ఎంపికై ఎంబీబీఎస్, ఇంజినీరింగ్, బీఎస్సీ నర్సింగ్ తదితర వృత్తికోర్సులను ప్రైవేట్ కళాశాలలో చదువుత్ను విద్యార్థులకు ఆర్థికసహాయం రూ.6.39 కోట్లు మంజూరుకు సంబంధించిన ఫైల్స్‌ను ఆమె ఆమోదించారు. కారైకల్‌లోని 3,001, మాహేలోని 421 మత్స్యకారకుటుంబాలకు రూ.1.88 కోట్లు ఆర్థికసహాయానికి ఎల్జీ కిరణ్‌బేడీ ఆమోదం తెలిపారు.

VAARTHA

28 SEP 2020

## యానాం బీచ్‌లో సైక్లింగ్



యానాం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

కేంద్ర పాలిత ప్రాంతమైన యానంలో గోదావరి సైక్లింగ్ క్లబ్ సభ్యుల బృందం ఆదివారం పర్యటించింది. 40 మంది సభ్యులు గల ఈబృందం కాకినాడ నుండి యానాం రాజీవ్‌గాంధీ రివర్‌బీచ్‌కు చేరుకుంది. కార్యక్రమంలో భాగంగా ఇక్కడ యువకులకు సైక్లింగ్‌పై అవగాహన కల్పించారు. సైక్లింగ్ మనకు ఎంతో అవసరమైన వ్యాయామమని, నిత్యం సైకిల్‌తొక్కడం వల్ల సంపూర్ణఆరోగ్యం సాధ్యమవుతుందని దానివల్ల కలిగే ఆరోగ్యప్రయోజనాలను యువకులకు వివరించారు. అదే విదంగా పట్టణాలలోనూ, నగరాలలోనూపెరిగి పోతున్న కాలుష్యాన్ని నివారించాలంటే ప్రతీ ఒక్కరూ సైకిల్ తొక్కడం ఎంతో మంచిదన్నారు. ఈ విషయమై ఇప్పటికే 107 పట్టణాలు సైక్లింగ్ ప్రోత్సహంచేందుకు ఆమెదం తెలిపాయని బృందం సభ్యులు తెలియచేసారు. మన రాజదాని అమరావతి, విశాఖపట్నం, తిరుపతి కూడా సైక్లింగ్‌కు ఆమోదం తెలిపిన నగరాలలో ఉన్నాయని ఈ సందర్బంగా వారు ప్రభాతవార్తకు వివరించారు.